మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 5 జనవరి 2025 పేజీలు 8

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 270 చెక్కులు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 137 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కళ్యాణలక్ష్మి పేదలకు వరం నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు తాసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై
# అవగాహన కల్పించాలి

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- నియమాలను జిల్లాలో పక్కగా అమలు చేస్తాం
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేలా అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లాల కలెక్టర్లని ఎస్పీలని, రవాణాశాఖ అధికారులను మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. శనివారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు రవాణా అధికారులతో రోడ్డు భద్రతా పరిరక్షణపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించగా. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ కొత్త సంవత్సరం ఒకటి జనవరి 2025 నుండి ఈనెల 31 వరకు నెల రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ బాదావత్ సంతోష్ మంత్రికి, తెలిపారు. ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించటం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచడం పాఠశాలలు కళాశాలలో దీనిపై పిల్లలకు పలు పోటీలు నిర్వహించి, జిల్లాలో పౌరులు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేలా అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా చేర్పడతామని మంత్రికి, కలెక్టర్ తెలియజేశారు. అలాగే ముఖ్య కూడలిలో రోడ్డు ప్రమాద నివారణ పై ప్రదర్శనలు నిర్వహించడం ,సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాల వరకు ప్రచార యాత్రలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా చేస్తామని మంత్రికి, కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు.

## మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని 13 వ వార్డు లో 30 లక్షల రూపాయల తో నిర్మించిన సిసి రోడ్ ను, 10 లక్షల రూపాయల తో నిర్మించిన మహిళా కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల విలువైన కాలాన్ని అన్నివిధాలా నష్టపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి యే లక్ష్యంగా పనిచేస్తున్నాం అని ఒక్క సంవత్సరం లోనే 120 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఖర్చు చేశామని, ఈ ఒక్క రోజే సుమారు రెండు కోట్లు రూపాయల అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని, అందులో కొన్ని ప్రారంభించుకోవడం, మరికొన్ని శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు.

మిగతా 2లో

## ధాన్యాన్ని రైస్ మిల్లర్‌లు
# ఎఫ్‌సిఐకి వెంటనే అప్పగించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 2023-24 రబీ, 2024-25 ఖరీఫ్ సీజన్లకు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సీఎంఆర్ ధాన్యం విషయంపై రైస్ మిల్లర్ల తో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్ కు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని జనవరి 25 లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సివిల్ సప్లై కార్పొరేషన్ కు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని కూడా రైస్ మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోపు మిల్లర్లు ధాన్యాన్ని అప్పగించకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లర్లు నిర్లక్ష్య ధోరణి వీడి సీఎంఆర్ ధాన్యాన్ని అప్పగించి చట్టపరమైన చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇంకా చాలామంది మిల్లర్లు ఎంత చెప్పినా బ్యాంకు గ్యారంటీలు ఇవ్వడం లేదని, అదే ధోరణి కొనసాగితే ధాన్యాన్ని ఇతరులకు షిఫ్టింగ్ చేయడానికి వెనుకాడబోమని తెలిపారు. సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం రమేష్, రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి జీవితంలో సైన్స్ చాలా అవసరం

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** ప్రతీ వ్యక్తి జీవితంలో సైన్స్ అనేది చాలా అవసరమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా విద్యా వైజ్ఞానిక ఉత్సవం జరిగింది. రెండవ రోజు శనివారం నాడు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... నేను చూసిన చాలా ప్రదర్శనలు చాలా బాగున్నాయని,చక్కటి ప్రదర్శనతో పాటు అర్థమయ్యే విధంగా వివరించారని కొనియాడారు. పరుగెడుతున్న ప్రపంచాన్ని పట్టుకోవడానికి ప్రయత్నం చేయాలని వారికి సూచించారు. సైన్స్ ఒక్కటే కాకుండా అన్ని విషయాలలో ప్రావీణ్యం సంపాదించాలని కోరారు. పాఠశాల గది నుండి సాధన చేయాలని, అందుకు ఉపాధ్యాయులు వారిని అన్ని విషయాలలో తీర్చి దిద్దాలని పేర్కొన్నారు.రాబోయే రోజులలో ఇంకా చాలా ప్రదర్శనలతో రావాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఎక్కువ మొత్తంలో పాల్గొనీ చక్కటి ప్రదర్శనలు ఇవ్వడం ఎంతో అభినంద నీయమన్నారు. రాబోయే రోజులలో వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కొనియాడారు. విద్యార్థుల వినూత్న ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సైన్స్ ఒక అద్భుతమైనదన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారు చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి 8000 వేల మంది విద్యార్థులు రావడం జరిగింది. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శనలు చూడటానికి బారులు తీరి వీక్షించారు. నియమించిన కమిటీలు వారి వారి బాధ్యతలు అలుపెరుగని రీతిలో చక్కగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చూపరులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు 8వేల మంది విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి యోగానంద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మెర్సీ వసంత, జిల్లా సైన్సు అధికారులు భాను ప్రకాష్, కనకప్ప, యాదయ్య శెట్టి, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, సీఎంఓ రాజేంద్ర కుమార్, ఎస్జిఎఫ్ సెక్రెటరీ గొడుగు నరసింహులు, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, ఎంఈఓ లు బాలాజీ, బాలకృష్ణప్ప, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, ట్రస్మా నాయకులు సుదర్శన్ రెడ్డి, ఎండి ఖదీర్, రాజేష్ కుమార్, సంఘాల బాధ్యులు నరసింహ, వెంకట్ రెడ్డి, రాములు, యశ్వంత్, లక్ష్మీకాంత్, జిహెచ్ఎంలు వెంకటయ్య, అన్నపూర్ణ, పిడీలు శ్రీధర్, మౌలాలి, వెంకటేష్ ,వేణు, రాజశేఖర్, కతలప్ప, రాజేష్, బాలరాజ్, సాయినాథ్, మాధవి, పర్వీన్, కృష్ణవేణి, పారిజాత, రాజేశ్వరి, అనంత సేన, అక్తర్ పాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటిపేజీ తరువాయి)

అంతకుముందు పోచమ్మ కాలనీ లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో ఆయన మాట్లాడి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ లక్ష్మి దేవి యాదగిరి గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వెన్నారపు లింగం యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, నాయకులు అజ్మత్ అలి, శామ్యూల్, ఫయాజ్ కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో మొబైల్ కెమెరాలు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - కళాశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి - ఎస్ఎఫ్ఐ




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొబైల్ కెమెరాలు వాష్ రూమ్ లో పెట్టిన వారిపై కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ డిమాండ్ చేశారు. భరత్ మాట్లాడుతూ ,రాష్ట్రవ్యాప్తంగా చాలా విద్యాసంస్థల్లో అమ్మాయిలకు రక్షణ కరువైందని ఈ మధ్యకాలంలోనే ఇలాంటి దుర్ఘటనలు అనేకంగా జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బ్యాక్ లాక్ పరీక్షలు రాయడానికి వచ్చినటువంటి విద్యార్థినిల వాష్రూమ్లలో సిద్ధార్థ ని విద్యార్థి మొబైల్ కెమెరా పెట్టినట్లు వారు ఆరోపించారు నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు .కళాశాల ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని సరైన పర్యవేక్షణ లేకుండా విద్యార్థి సంఘాలను కనీసం కళాశాలలోకి అలో చేయకుండా ప్రిన్సిపల్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని భరత్ ఆరోపించారు .కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్,నందు, ఈశ్వర్, నాయకులు మొగిలి అజయ్ పాల్గొన్నారు.

## వందేళ్ళ ఎర్ర జెండా పాట ఆవిష్కరణ

### - ప్రజా ఉద్యమాలకు పాటే ప్రాణం

### - సిపిఐ జాతీయా పూర్వ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజా ఉద్యమాల నిత్యం గొంతుక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సంబరాల సందర్భంగా గాయని శ్యామల స్వీయ రచన గానంతో రూపొందించిన వందేళ్ళ ఎర్రజెండా పాట ఆడియో, వీడియోలను సిపిఐ జాతీయ పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి, సిపిఐ జాతీయ నాయకులు సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి తో కలిసి శనివారం హైదరాబాదులోని సి ఆర్ ఫౌండేషన్ కళాక్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ కు చెందిన సింగర్ శ్యామల స్వీయ రచనతో వందల పాటలు పాడటం అభినందనీయమన్నారు. శ్యామల తన పాటల్లో సామాజిక, రాజకీయ అంశాల్లో మార్క్సిజం నూరిపోస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తుందన్నారు. ప్రజా ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తుందని కొనియాడారు. జనం పక్షాన నిలిచే పాటలకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని, ప్రజా సమస్యలను ఎత్తిచూపే పాటలు రూపొందించాలని సూచించారు. పార్టీ ఆవిర్భావం వేడుకల కోసం ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి పాట రూపొందించడం గొప్ప విషయం అన్నారు. మరిన్ని విప్లవ గేయాలతో సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలని ఆకాంక్షించారు. శ్యామల ఆటపాట రచనలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పల్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శ్యామల పార్టీ పట్ల నిబద్ధతతో మేధస్సుకు పదును పెడుతూ తనదైన శైలిలో పార్టీ గేయాలు, అమరవీరుల స్మృతి గీతాలు, సామాజిక చైతన్య పాటలు అందిస్తుందన్నారు. శ్యామల ఎంఫిల్ లో గోల్డ్ మెడలిస్టుగా రాణించడం సంతోషకరమని మునుముందు మరిన్ని పాటలు రాసి వినిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియూసి జాతీయ నేత సురవరం విజయలక్ష్మి సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి చెన్నకేశవ, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె విజయరాములు, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, కందాల రామకృష్ణ ,తెలంగాణ ఉద్యమకారుడు ఆర్ ఎన్. శంకర్ శేర్లింగంపల్లి సిపిఐ నేతలు రామకృష్ణ, చందు యాదవ్,కన్య గారి నరసింహారెడ్డి సుధాకర్, శివ, నారాయణ,కొండల్ కళాకారులు గోపి, సుధాకర్ సురేష్,పద్మావతి పాల్గొన్నారు.

## మురుగు నిల్వకుండా శాశ్వత పరిష్కారం

### - 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్:** మురుగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం త్వరలోనే చర్యలు చేపడతామని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు విద్యానగర్ కాలనీలో డ్రైనేజీ.. మురుగునీరు రోడ్లపైకి, ఇండ్ల మధ్యన పేరుకు పోతుందని కాలనీవాసులు సమస్యను కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి మురుగునీరు రోడ్లపై, ఇండ్ల మధ్య నిల్వకుండా జెసిబి సాయంతో తాత్కాలిక డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేసి పరిష్కారం చూపారు. త్వరలోనే మునిసిపాలిటీలో చర్చించి డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఈ సందర్భంగా కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కౌన్సిలర్ వెంట లింగం, బుద్ధ, షఫీక్, మున్సిపల్ సిబ్బంది బాసిత్ సుధీర్ ,రాము ఉన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సినీనటి



**మల్దకల్ మేజర్ న్యూస్:** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రముఖ సినీ నటుడు కీర్తిశేషులు శ్రీహరి సతీమణి డిస్కో శాంతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయ అన్నదానానికి రూ.5016 లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర రావు, రేపల్లె కేశవర్ధన్ రెడ్డి, సవారన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అలంపూర్ ఎమ్మెల్యే



**మల్దకల్ మేజర్ న్యూస్:** మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు శనివారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని చరిత్ర పుస్తకం బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అర్చకులు ఎమ్మెల్యేకు వినిపించి వివరించారు.

## సరితమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**మల్దకల్, మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, మల్దకల్ మండల నాయకులు సిక్కిన మల్దకల్, ధోని ఆంజనేయులు, లక్ష్మణ్,తిమ్మప్ప, నాగన్న తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## 3 రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** నేటి నుండి ఈనెల 8వ తేదీ వరకు మొత్తం 3 రోజులు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వాహక అధికారి పుట్ట వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జానంపేట దగ్గర ఎన్ హెచ్-44 బ్లాక్ స్పాట్ల వద్ద రోడ్ వైండింగ్ కారణంగా మిషన్ భగీరథ పైపులైన్ మార్చడం జరుగుతుందన్నారు. అందువలన ఈ పని పూర్తి కావడానికి సుమారు 3 పడుతుందని దీంతో నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది అని తెలిపారు. మరమ్మత్తుల కారణంగా అడ్డాకల మండల్ లోని 19 గ్రామాలకు, మూసాపేట మండలంలో 17 గ్రామాలకు మొత్తం 36 గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయము కలుగుతుందన్నారు. ప్రజలందరూ సహకరించగలరని కోరారు.

## ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి : ఎమ్మెల్యే



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ శ్రీ క్షీరలింగేశ్వరస్వామి జాతర మహోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ, పోలీస్,పలు మండల శాఖ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జాతర ఉత్సవాలపై ఎమ్మెల్యే ,ఆలయ కమిటీ సభ్యులు,పలు శాఖా అధికారులతో సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈనెల 13 మంగళవారం నుంచి 19 తేదీ ఆదివారం వరకు జరుగు మహోత్సవాలు వైభవంగా జరుగుతాయిని , ఉత్సవాలకు చేపట్టాల్సిన పనులు గురించి పూర్తిస్థాయిలో సభ్యులను, అధికారులను అడిగి తెలుసుకున్ని జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. మండల అన్ని శాఖల అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య,ఎంపీఓ విజయలక్ష్మి ,ఏఓ సుదర్శన్ గౌడ్, ఎస్సై నవీద్, అన్ని శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజమూరు ఆంజనేయస్వామిని దర్శించుకున్న దేవరకద్ర తాహసిల్దార్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** చిన్నరాజమూర్‌లో వెలసిన శ్రీ ఆంజనేయం స్వామి వారిని దేవరకద్ర తాసిల్దార్ కృష్ణయ్య. శనివారం నాడు దర్శించుకుని. ఆలయంలోని ప్రత్యేక పూజలు చేశారు. ఆర్ఐ శరత్, ఈవో కవిత, ప్రసాద్, ఆలయ చైర్మన్ రాఘవేంద్ర చారి, అర్చకులు హన్మేశ చారి, జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ పాల్గొన్నారు.

## పాత్రికేయులను సన్మానించిన చిన్న రాజమూర్ దేవస్థాన ఆలయ సిబ్బంది



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** చిన్న రాజమూర్ గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో దేవరకద్ర మండల పాత్రికేయులను శనివారం ఆలయ సిబ్బంది ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవోలు డి.కవిత, ప్రసాద్,ఆలయ చైర్మన్ రాఘవేంద్ర చారి, అర్చకులు హన్మేశ చారి, పాత్రికేయుల బృందం,తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులను సన్మానించిన దేవాలయ చైర్మన్



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశన క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం మండలానికి చెందిన వివిధ దినపత్రిక విలేకరులను దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఘనంగా సన్మానించారు. అంతకుముందు దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారాంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమారన్న చంద్రశేఖర రావు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సివిల్ సప్లై గోదాం హమాలీల సమ్మె



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** సివిల్ సప్లై గోదాం హమలీల సమస్యలు పరిష్కరించాలని కల్వకుర్తి సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి నాలుగవ రోజు చేరుకుంది. సివిల్ సప్లై హమాలిస్ యూనియన్( సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు ఎన్, బాలయ్య సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ గత సంవత్సరం క్రితం పెంచిన హమాలీ రేట్ల ఒప్పందం ప్రకారం, ఇతర అలవెన్సులు ఎరియర్స్ తో సహా చెల్లించే వరకు అమాలిస్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె ఆపే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో విడుదల చేసి హమాలీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, యూనియన్ నాయకులు కడారి యాదయ్య, జంగయ్య, కృష్ణా, నరేష్, బీరయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ,మరియు జనరల్ గురుకులాలలో దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపల్ అచ్చంపేట



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ, ఎస్సీ, బీసీ మరియు జనరల్ గురుకులాలలో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు అడ్మిషన్లు స్వీకరించడం జరుగుతుందని, నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట గురుకుల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ తీగల అంజయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఐదవ తరగతి పరీక్ష వ్రాయుటకు అర్హులని అలాగే 6,7,8,9 తరగతులలో ఉన్న బ్యాక్లాగ్ ఖాళీలన్నింటికీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు తమకు దగ్గరలో ఉన్న గురుకుల పాఠశాలలో సాయంత్రం నాలుగు గంటల నుండి హెల్ప్ లైన్ డెస్క్ ను సంప్రదించవచ్చునని తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ ఫిబ్రవరి 2 వరకు ఉంటుందని తెలిపారు.

## వెంచర్ పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని కుర్మిద్ద శివారులో గల సర్వేనెంబర్ 25, 26, 27 లో సింగపూర్ టౌన్ పేరిట ఏర్పాటు చేసిన 30 ఎకరాల వెంచర్ ను శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎల్లమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు వెంచర్ ను పరిశీలించినట్లు తెలిపారు, గ్రామపంచాయతీ నుండి ఈ వెంచర్ కు ఎలాంటి అనుమతులు లేవని ఆమె వెల్లడించారు, అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటుచేసిన యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు, అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట కారోబార్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## భూనిర్వాసితుల ఖాతాల్లో పరిహారం జమపై హర్షం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఐదు గ్రామాలు, 15 తండాల ప్రజల దాహార్తి, సాగు కష్టాలు తీర్చేందుకు చేపట్టిన మార్కడేయ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసిత అన్నదాతల ఖాతాల్లో శనివారం రూ.8928,038 (దాదాపు రూ.90 లక్షలు) పరిహారం నిధులు జమ కావడంపై మాజీ సర్పంచ్ అవంతి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని శాయిన్పల్లి, గంగారం గ్రామాల పరిధిలో చేపట్టిన మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నదాతలకు పరిహారం చెల్లించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వనాయకులు నిర్లక్ష్యం వ్యవహరించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడి నిధులు విడుదల చేయించడంతో బాధిత రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఈనెల ఆఖరు వరకు ప్రాజెక్టు పనులు అన్ని పూర్తి చేసి నీటి సరఫరా చేపట్టనున్నట్లు తెలిపారు. రెండేళ్లు పరిహారం కోసం ఎదురు చూస్తున్న నిర్వాసిత రైతులకు పరిహారం మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి శాయిన్పల్లి మాజీ సర్పంచ్ అవంతి శంకర్, దస్తగిరి, మండల కాంగ్రెస్ నాయకులు మిద్దె రాములు, బంగారి పర్వతాలు, హరీష్ రెడ్డి, రాంచందర్ నాయక్, వెంకటస్వామి, అమృత్ రెడ్డి, తిరుపతయ్య, వీరేందర్, దీపా నాయక్, శాయిన్పల్లి, గంగారం గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## హలో ఇరాని టీ-కుండా బిర్యాని ప్రారంభం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండ వింజమూర్ ఎక్స్ రోడ్ వైన్స్ సమీపంలో హలో ఇరానీ టీ-కుండ బిర్యాని ని ముఖ్య అతిథులు మాజీ సర్పంచ్ కృష్ణయ్య హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, నిర్వాహకులు వేపూరు మాజీ ఎంపీటీసీ ఖాజా గౌడ్, హన్వాడ శ్రీను గౌడ్, వై. పవన్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, కురుమయ్య, శ్రీనివాసులు, శివ గౌడ్, నరసింహులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందికి ఒత్తిడి సైకాలజీ సెమినార్ నిర్వహణ : మహబూబ్ నగర్ ఎస్పీ డి జానకి





**మహబూబ్‌నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లా పోలీసు సిబ్బందికి విధి నిర్వహణలో వ్యక్తిగత జీవితంలో ఒత్తిడిని అధిగమించడం కోసం జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం, జడ్చర్లలో నందు సైకాలజిస్ట్ డాక్టర్ పి. లక్ష్మణ్ ప్రత్యేకంగా సెమినార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ జిల్లా డి. జానకి మాట్లాడుతూ పోలీసు విధులు సవాళ్లతో కూడినవని, ప్రజా రక్షణ కోసం సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ఒత్తిడిని అదుపులో పెట్టడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీని వల్ల పనితీరు కూడా మెరుగుపడుతుంది అని అన్నారు. పోలీసు కుటుంబాలకు కూడా మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని, వ్యక్తిగత జీవితం మరియు ఉద్యోగం మధ్య సమతుల్యత సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డాక్టర్ పి. లక్ష్మణ్ మార్గదర్శకంతో పోలీసు సిబ్బందికి ఒత్తిడి నిర్వహణ పై పలు అంశాలు వివరిస్తూ, ఆయా ధ్యాన పద్ధతులు, పనిలో సమతుల్యత నిర్వహణ గురించి వివరించారు. ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే పద్ధతులు, అలాగే దైనందిన జీవితంలో ధ్యానం, యోగా, మెదడుకు విశ్రాంతి కల్పించే ఉపాయాలను వివరించారు. ప్రాక్టికల్ సెషన్ ద్వారా కొన్ని మెడిటేషన్ టెక్నిక్స్, శ్వాస నియంత్రణ పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా, పోలీసులు తమ ఒత్తిడి అనుభవాలను పంచుకున్నారు. సైకాలజిస్ట్ డాక్టర్ పి. లక్ష్మణ్ వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చి, వారికి సరైన మార్గనిర్దేశం అందించారు. ఈకార్యక్రమంద్వారా పోలీసులు తమ ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించ డానికి అవసరమైన మానసిక ప్రాబల్యాన్ని పొందారు. ఒత్తిడి వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యల పరిష్కారానికి సరళమైన, ఫలవంతమైన మార్గాలను తెలుసుకున్నారు. పోలీసు శిక్షణ కేంద్రం వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమం వల్ల వారు తమ విధులపట్ల మరింత ఆత్మవిశ్వాసం కలిగి, ఒత్తిడి నిర్వహణ పట్ల అవగాహన పెంచుకున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సిబ్బంది అందరూ ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమనులో అదనపు ఎస్పీ రాములు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వర్టికల్ డీఎస్పీ సుధర్శన్, డిటిక్ ఇన్స్పెక్టర్ రవి, %=×%లు కృష్ణయ్య, నాగేశ్, రవి, రమేశ్, ఐటి కోర్ టీం రాఘవేందర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ సంస్థలే విద్యుత్ బస్సులను కొనుగోలు చేయాలి

### - ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బిక్షపతి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఆర్టీసీ సంస్థలే విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి, నిర్వహించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బిక్షపతి మరియు వెంకటయ్య లు మాట్లాడుతూ 70 సంవత్సరముల నుండి రవాణా అవసరాలను చౌకగా తీరస్తున్న ఆర్టీసీ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు మేలు కలిగించే విధంగా విద్యుత్ బస్సుల కొనుగోలుకు నిర్వహణ వారికి సబ్సిడీ ఇస్తున్నది అదే సబ్సిడీని ఆర్టీసీలకు ఇచ్చి నిర్వాహన కూడా ఆర్టీసీలే చేసుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరముల నుండి టిఎస్ఆర్టిసి విస్తరణ జరగకపోగా కుదించక పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు . రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని,పెంచకుండా ఇటు ప్రయాణికులకు ఇబ్బందులు కార్మికులకు పని భారం పెరిగిందని . హైదరాబాదులో 3000 విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీలకు అధ్యప్రాతిపాదికన ఇస్తామని చెబుతున్నారని ఈ నిర్ణయం వలన ఆర్టీసీలు కార్పొరేట్ చేతుల్లోకి వెళ్తున్నాయని అన్నారు. ఈ విధానం వలన ప్రజలకు కార్మికులకు ఎదురవుతున్న సమస్యలపై చర్చ జరగాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ నిర్ణయించిందని అందుకుగాను జనవరి,6 2025 తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు జరపాలని నిర్ణయించింది ఆర్టీసీలోని అన్ని కార్మిక సంఘాల నాయకులు యూనియన్లకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయగలరని కే బిక్షపతి గౌడ్ ఎస్ వెంకటయ్య కోరారు.

## అందరికి అందుబాటులో 108 సేవలు, పోగ్రామ్ మేనేజర్ రవికుమార్



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో 108 వాహనం ఉన్నందున ప్రజలందరూ ఆపద సమయంలో వాడుకోవాలి అని ఉమ్మడి జిల్లా పోగ్రామ్ మేనేజర్ రవికుమార్ అన్నారు.108 సేవల అవగాహన కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పోగ్రామ్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ రేవల్లి మండలానికి ఒక 108 వాహనం అందుబాటులో ఉన్నదని,ప్రమాద సమయంలో, ఆరోగ్య సమస్య లు ఉన్నవారు,అత్యవసర సమయాల్లో మండల ప్రజలు 108 నొంబ్బెర్ ఫోన్ చేయడం ద్వారా వారి వివరాలు తీసుకుని వెంటనే వారి వద్దకు 108 వాహనం వస్తుందని, ఈ సదుపాయం ను మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ వాహన సేవలు ఎలాంటి డబ్బులు అవసరం లేకుండా ఉచితంగా ఉపయోగించుకోవచ్చు అని, ఇది ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యం అని అన్నారు.అనవసరంగా ప్రవేట్ వాహనాలు వాడుకొని ప్రజలు డబ్బులు కోసం ఇబ్బందులు పడవద్దు అని రవికుమార్ చెప్పారు. ఈ అయన 108 సిబ్బంది కీ పలు సూచనలు చేశారు. ప్రమాద బాధితుల ను, రోగులను ఇబ్బంది లేకుండా వారిని సమీప ఆసుపత్రి కి త్వరిత గతినా చేరావేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో రవికుమార్ వెంట జిల్లా మేనేజర్ రత్నమయ్య, 108 వాహనం పైలెట్ కిరణ్,ఈ ఎం టీ జయప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టియు సంఘం ధ్యేయం : మండల అధ్యక్షులు దండు శేఖర్



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టియు సంఘం ధ్యేయమని మండల అధ్యక్షులు దండు శేఖర్ అన్నారు. పీఆర్టియు మండల సభ్యుల ఆధ్వర్యంలో శనివారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, బ్యాంకు,అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు, తదితర కార్యాలయల్లోని అధికారులకు, సిబ్బంది కి పీఆర్టియు టీఎస్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను అందజేశారు. ఆనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార దిశగా అహర్నిశలు పని చేసే ఏకైక సంఘం పీఆర్టియు టీఎస్ అన్ని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు నూతన విద్యా ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలు సామర్థ్యాలను మెరుగుపరచి విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియుటిఎస్ మండల గౌరవ అధ్యక్షులు నల్లే శివరాజ్, అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎంఆర్. అజయ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు తిరుమల రావు, తాహాశీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, కార్యదర్శి వి. రామకృష్ణ, రాష్ట్ర జిల్లా సభ్యులు విరుపాక్షప్ప, నరేందర్, కుర్మన ,రమేష్, ఈరన్న, శ్రీనివాసులు ,రాఘవేంద్ర, రాజన్న ,చంద్రశేఖర్ ,ఆనంద్, సంతోషి ,రేణుక దేవి, పద్మాలత,షాహిన్, ఖాసీం ఆలీ,రంగారావు, రవికుమార్ ,భారతి, అస్మానిషాత్, సురేఖ, తాయప్ప, పుష్ప, అఖిల్, ఉమేష్, వినోద్, బ్యాంకు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి విజయోత్సవ సభ గోడపత్రికలు విడుదల చేసిన వీసీ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో లా ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు చేస్తున్న సందర్భంగావిద్యార్థి విజయోత్సవ సభను ఈనెల 8వ తేదీన లైబ్రరీ ఆడిటోరియం పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సభకు సంబంధించిన గోడ పత్రికను ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ మరియు ఓఎస్డి టు వైస్ ఛాన్సర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. విద్యార్థ నాయకులు మాట్లాడుతూ ,ఈనెల 8వ తేదీన నిర్వహించే విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని అదేవిధంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్, రిజిస్టర్ ఇతర అధ్యాపక బృందం పాల్గొంటున్నారని అన్నారు.కావున విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పియు జేఏసీ చైర్మన్ బత్తిని రాము, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తిక మాదిగ ,పిడిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్, ఎన్ఎస్‌యుఐ -పియు అధ్యక్షుడు వంశీ కుమార్ ,ఎస్ ఎఫ్ ఐ -పి యు నాయకులు ఆంజనేయులు విద్యార్థులు స్వామి అజార్ శివ రవి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
5 జనవరి 2025

## విజయవంతంగా జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్



**మహబూబ్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం మహబూబ్నగర్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో విజయవంతంగా జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ చాటిన పరీక్షకు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుండి దాదాపుగా 250 మంది విద్యార్థులు ఈ యొక్క పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. తెలుగు ద్వితీయ విభాగాలలో బహుమతులు సాధించిన విద్యార్థులకు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థులు ఇదే వేగాన్ని భవిష్యత్తులో కూడా సాధించి విజయాలు సాధించాలని సూచించారు. జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్ ,రాష్ట్ర ఫోరం అధ్యక్షుడు శ్రీ రథంగ పాని రెడ్డి, మోహన్ రెడ్డి, ఇబ్రహీం, పాండురంగ ,బాల వర్ధన్ రెడ్డి, శివరాజ్, వెంకటయ్య, శ్రీలేఖ, సుజాత, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా ధనుర్మాసం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా ధనుర్మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం 21వ రోజు సందర్భంగా ఆలయ ట్రస్టు చైర్మన్ కల్వ మనోహర్ ఆధ్వర్యంలో మహిళ భక్తులచే వెన్న చిలక కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు గోపికల వేషధారణలో వెన్న చిలక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఆలయ ట్రస్టు చైర్మన్ తో పాటు రవిచంద్ర, కల్వ రమేష్, రమణ, నరేందర్ రెడ్డి, గంప వెంకటేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, దేవాలయంలో ప్రతి ఏటా ధనుర్మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్ పేర్కొన్నారు, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ సైక్లింగ్ పోటీలు ప్రారంభం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి రామిరెడ్డి, నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి నర్సింహులు ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ సైకిలింగ్ పోటీలను జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో జండా ఊపి సైక్లింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో 14 సంవత్సరాల్లోపు, 17 సంవత్సరాల్లోపు ,19 సంవత్సరాల్లోపు బాల బాలికలు 100మంది పాల్గొన్నారు.బి గోపాలం మాట్లాడుతూ ఈ జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్10కి.మీ. సైక్లింగ్ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన బాలబాలికలను ఈనెల 6 నుండి 8 వరకు హైదరాబాద్ కీసరలో జరుగు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైకిలింగ్ పోటీలలో పాల్గొంటారని, ఈ క్రీడాకారులకు క్రీడా దుస్తులను హెల్మెట్లను బి.గోపాలం అందజేసి రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో రాణించి మన జిల్లా కీర్తి ప్రతిష్ట పెంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు విష్ణువర్ధన్, నరేష్, ఈశ్వర్, మీనా కుమారి ,రాకేష్, విద్యాసాగర్ , లావణ్య, బి. దీప, రమేష్ కుమార్, శ్రీలత, స్వాతి, రవీందర్ రెడ్డి, వందమంది బాలబాలికలు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న శ్రీసాయి స్కూల్ విద్యార్థులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లాకేంద్రంలోని చిట్టెం మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఫ్రే ర్ లో నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్ సైన్స్ ఫ్రేర్ లో ఉత్తమ ప్రతిభ సాధించిన శ్రీసాయి హైస్కూల్ విద్యార్థులకు బహుమతి నీ అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పరంగా విద్యార్థులు చకటి ప్రయోగాన్ని చేసి అందరినీ ఆకట్టుకోవడం సంతోషమన్నారు కార్యక్రమంలో పాఠశాల కర్స పాండెంట్ సాయిలిలా,ప్రిన్సిపాల్ బాలప్ప ఉపాధ్యాయునిబృందం పాల్గొన్నారు.

## నైపుణ్య వేదిక ఉద్యోగ దీపిక, అవకాశాలపై అవగాహన అవసరం



**మహబూబ్నగర్ టౌన్ మేజర్న్యూస్:** ఆదర్శ్ డిగ్రీ పీజీ ఎంబీఏ కళాశాలలో హెచ్డిఎఫ్సిబ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం విజయవంతంగా టెక్నికల్ స్కిల్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ హెడ్ ఆఫ్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ జి.అశోక్ కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలపై విద్యా ర్థులు, తల్లితండ్రులకు సమన్వయంతో శిక్షణ పొంది ఉద్యోగాలను పొందవచ్చని చెప్పారు. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ పూర్తిచేసినా..సరైన కొలువులు లభించక ఎంతోమంది యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. వారిలో నైపుణ్యా లకు పదును పెట్టి, ఉద్యోగాలు సాదించేలా చేయడంలో భాగంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తనలో ఉన్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుంటూ కాంపిటీటివ్ పరీక్షలలో విజయాలు సాధించడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఆఫ్ డీప్ ఐక్యూ కంపెనీ సీఈఓ రాజకుమార్, ఆదర్శ్ కళాశాల డైరెక్టర్ రాములు, ఆదర్శ్ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎంబీఏ ప్రిన్సిపల్ జాయిస్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## పత్రికా రంగంలో సూర్య దినపత్రిక ప్రత్యేక ప్రస్థానం : ఎస్ఐ నాగరాజు, ఏవో అనిల్





**లింగాల, మేజర్ న్యూస్:** ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారదులుగా నిలిచే పత్రికా రంగంలో అడుగిడి నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తూ సూర్య దినపత్రిక అనతి కాలంలోనే సామాన్య ప్రజలకు చెరువైందని లింగాల ఎస్సై నాగరాజు, మండల వ్యవసాయ అధికారి అనిల్ అన్నారు. సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను లింగాలలో శనివారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని ప్రజావాణి సూర్య దినపత్రిక బాణీగా 18 ఏళ్ల సూర్య దినపత్రిక ప్రత్యేక ప్రస్థానంలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వాల దృష్టికి తీసుకుని వచ్చి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటున్నదని అన్నారు. పత్రికారంగ సేవలు వెలకట్టలేవని అన్నారు. ఒక విధమైన సంస్కరణ కోసం ప్రజలను ప్రభావితం చేయడానికి వార్త పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. నలుమూలల నుండి అసాధారణ విషయాలను తెలియజేసి సాధారణ ప్రజల దైనందిక జీవితంలో సూర్య పత్రిక ఒక భాగమైందనని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రభావితం చెయగలిగే విధంగా ప్రజాభిప్రాయాలను రూపొంది స్తూ ప్రతిబింబముగా సూర్య దినపత్రిక నిలుస్తున్నదని అన్నారు. అక్షరమే ఆయుధంగా జనాలకు చైతన్య పరుస్తూ సమాజ నిర్మాణానికి మూలస్తంభంగా నిలుస్తూ నిరంతరం శ్రమిస్తున్న సూర్య దినపత్రిక 2025 వసంతంలో మరింత ఉన్నతి సాధించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు భరత్ కుమార్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట వెంకటేశ్వర కాలనిలో అయ్యప్ప మహాపడిపూజని ఘనంగా నిర్వహించారు. పులిజాల రమేష్ తన 30వ మాలధారణ సందర్భంగా తన స్వగృహంలో హైదరాబాద్ కాటేదాన్ గురుస్వామి వివేకానంద ఆధ్వర్యంలో శనివారం పూజలు ఘనంగా నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, లక్ష్మిదేవి, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామి కి పూజలు నిర్వహించి, పంచామృతాలతో అభిషేకాలు చేసారు. 18 మెట్లకు పడి వెలిగించారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప మాల ధరించిన శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, పోకల మనోహర్ లు హాజరై పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం స్వాములకు, భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిజాల రమేష్, హుస్సేన్, రఘురాం, అంజనీ కుమార్, సాయిబాబు, నాగరాజు, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## అంధుల కోసం ప్రత్యేక లిపిని సృష్టించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

### - జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అంధుల కోసం ప్రత్యేక లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లో ని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ 216 జయంతి వేడుకలను నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమానికి వచ్చిన అంధులతో కలిసి కేక్ కట్ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. అంధుల కోసం ప్రత్యేక లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని చెప్పారు. ప్రస్తుతం అందులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అందుకు మన జిల్లాలో ఉన్న ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పెరవలి గాయత్రి, బ్యాంకు ఉద్యోగి మధు ఉదాహరణ అని చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పెరవలి గాయత్రి, బ్యాంకు ఉద్యోగి మధు సహా పలువురు అంధులను సన్మానించారు. అదేవిధంగా, అంధులకు వాకింగ్ స్టిక్స్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, సంక్షేమ శాఖ సిబ్బంది, పాల్గొన్నరు.

## హెల్మెట్ లేకుంటే కలెక్టరేట్లోకి ద్విచక్ర వాహనానికి నో ఎంట్రీ

### -నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్, శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, వాహనాలకు అంటించే అవగాహన స్టిక్కర్ లను కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ.... .రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనదని,మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాలలో 18 నుంచి 45 సంవత్సరాల లోపు వారే ఎక్కువగా చనిపోతున్నారని, వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల పై పోలీస్ శాఖ అధికారుల ద్వారా కనుగొన్న బ్లైండ్ స్పాట్ల వద్ద రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు కలెక్టర్ సూచించారు. ద్విచక్ర వాహనాలు హెల్మెట్ లేకుంటే కలెక్టరేట్ లోకి అనుమతులు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే కలెక్టరేట్ కార్యాలయ గేటు వద్ద హెల్మెట్లను అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుంటే అక్కడే కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి చిన్న బాలు, డి ఈ ఓ ఏ రమేష్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ, వివిధ శాఖల అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సోదరుని మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మండల బిఆర్ఎస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి మొదటి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మదానపురం మండల బి.అర్.ఎస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి, కృష్ణయ్య యాదవ్, మహిళా అధ్యక్షురాలు జయంతి, మండల అధ్యక్షులు యాదగిరి,మహేష్, తిరుపతయ్య,చాంద్ పాషా, శ్రీనివాసులు, మాసన్న, కురుమూర్తి, విష్ణు, గోపాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ సేవా భవనం నందు లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో, లయన్ డీవీ చారి అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 70 మంది వరకు కంటి చికిత్స కోసం హాజరు కాగా, పరీక్షించి కంటి శస్త్రచికిత్స అవసరం ఉన్న 30 మందిని ఆపరేషన్ కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని, మక్తల్ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, సభ్యులు కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, మామిళ్ల పృథ్వీరాజ్, కంటి వైద్య నిపుణులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**తెలకపల్లి మేజర్ న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట జాతీయ కమిటీ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ డప్పు స్వామి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు – వెయ్యి గొంతులు ప్రదర్శన కార్యక్రమంలో బాగంగా ఏబిసిడి వర్గీకరణ కోసం మండల కేంద్రంలోని యోగా భవనంలో తెలకపల్లి మండల డప్పు కళాకారుల కమిటీని నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బొప్పల్లి సుల్తాన్, జిల్లా ఉపాధ్యక్షులు, కే శ్రావణ్ కుమార్, బైండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డప్పు లక్ష్మణ్, బిజిన పల్లి మండల అధ్యక్షులు శివ, సీనియర్ నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమ్ము ఆనంద్ ఉపాధ్యక్షులు రెడ్డపాకుల పరమేష్, శివాజి, బొప్పల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల మల్లేష్ బాబు సహాయ కార్యదర్శిలు విష్ణు గౌతమ్ పల్లి, ముద్దుల రాజు అనంతసాగర్, కోశాధికారి మల్లేష్ ప్రచార కార్య దర్శులు, చందు, బొల్లె జగన్, గౌరవ అధ్యక్షులు: రెడ్డపాకుల రమేష్, చక్రవర్తి, బండారి సుధాకర్, రెడ్డపాకుల కృష్ణయ్య, గుగ్గిళ్ళ ప్రకాష్, సలహాదారులు బారిగారి రమేష్, గడ్డమీది ఆంజనేయులు, బి శివ శంకర్,%=%. బాబు సోషల్ మీడియా ఇన్చార్జ్ సంపత్, శివ తదితరులను ఎన్నుకున్నారు.

## స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
## - బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి అన్నారు. శనివారం బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షుడు కావలి రామకృష్ణ ఆధ్వర్యంలో రాజాపూర్ బూత్ నంబర్112 అధ్యక్షుడిగా పల్లె కృపేంధర్, జనరల్ సెక్రటరీగా చక్రపాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్యఅతిథులుగా మండల ఇన్చార్జి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేసి ప్రజా ప్రతినిధులను చేయాలని.. ఇది సాధ్యం కావాలంటే ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపరచి వాటిని అక్కడ అమలయ్యేలా కార్యకర్తలు ముందుండాలని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వైఫల్యాల గురించి వివరించాలని అన్నారు. జిల్లా నాయకులు వనపర్తి నర్సింలు, పల్లె శేఖర్, తక్కనపల్లి రాజు, ఆనంద్, ఆదిత్య, బాల గౌడ్, హరికృష్ణ రెడ్డి, గంగాధర్ గౌడ్, అరుణ్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పియు వాలీబాల్ మహిళల జట్టు పయనం



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఈనెల 7వ తేదీ నుండి 11 వరకు తమిళనాడు రాష్ట్రంలోని జె.పి.ఆర్ విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్ జోన్ వాలీబాల్ మహిళల ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని శనివారం పాలమూరు విశ్వవిద్యాలయ వాలీబాల్ మహిళల జట్టు బయలుదేరింది. పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయ ఉప కులపతి జి.ఎన్ శ్రీనివాస్ క్రీడాకారులకు ట్రాక్ సూట్లు మరియు సంబంధిత క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, ఓ ఎస్ డి మధుసూదన్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజ్ కుమార్, పి యు వ్యాయామ ఉపాధ్యాయుడు వై. శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు రామచందర్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# సేవానిరతితో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

### - ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలి - జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల, మేజర్ న్యూస్:** నిరుపేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగపరచుకొవాలని జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. శనివారం అంబటిపల్లి గ్రామంలో నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు చెంచు గిరిజనులకు అదేవిధంగా వివిధ గ్రామాలలోని నిరుపేదలు చలికాలంలో ఇబ్బందులు కలగకుండా దుప్పట్లను వితరణ చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగు వర్గాల చెంతకు చేర్చినపుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఆదిశగా పని చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజా ప్రతినిధిగా ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ అన్ని విధాలుగా అచ్చంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వైద్య వృత్తికి వన్నె తెస్తూ నిరుపేదలకు వైద్య పరంగా ఉచితంగా సేవలందిస్తూ వివిధ శస్త్ర చికిత్సలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని గుర్తుచేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ అనురాధ నల్లమల అటవీ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాలను, చెంచు గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుండడం తమవంటి వారికి స్ఫూర్తిదాయకమని అన్నారు.తన చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి తమ కుటుంబం పేదరికం అనుభవించిందని గుర్తుచేసుకున్నారు.బంగారు భవిష్యత్తు విద్యతోనే సాధ్యమని దానికి నిదర్శనం తానేనని అందుకే నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనందిస్తూ పేదలకు అండగా నిలుస్తూ పలు విధాలుగా సేవానిరతితో స్వచ్ఛంద కార్యక్రమాలను చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్రాం రాజు, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ , టౌన్ మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మి,శాయిన్ పేట మాజీ ఎంపిటిసి లింగస్వామి, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య , అంబటిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతారెడ్డి, జగదీష్, వెంకటరాజు, దేశెట్టి దుర్గాప్రసాద్, భాష, మహేష్, ఎండి పాషా,ధారారం దస్తగిరి, గోపాల్, మారేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: వి. రజిని



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామం దగ్గర గల జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల లో వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ వనపర్తి జిల్లా కార్యదర్శి వి రజిని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు, మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షలలోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు %చీూూూూ% టోల్ ఫ్రీ నెంబర్. 15100 కాల్ చేసి పొందవచ్చు. ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొందవచ్చు. మహిళా చట్టాలలో ముఖ్యమైనవి గృహహింస చట్టం మానసికంగా, శారీరకంగా, మరియు ఆర్థికంగా హింసించడం అవి శృతిమించినప్పుడు కోర్టును ఆశ్రయించవచ్చు, అక్కడ ఇరు కుటుంబీకులను పిలిపించి సమన్వయం చేసే అవకాశం ఉంటుంది. అలాగే అదనపు వరకట్నం నిషేధ చట్టం గురించి వివరించారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని సూచించారు. మైనర్లకు బాల్యవివాహాలు చేయరాదని వివరించారు. అదేవిధంగా పిల్లల చేత పనులు చేయించరాదని వివరించారు. చట్టాలను అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటుచేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సన్మార్గంలో పయనించాలని వివరించారు. లోక్ అదాలత్ ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అర్హులైన సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లల ను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గురువయ్య గౌడ్ విద్యా హక్కులు గురించి వివరించారు. అదేవిధంగా ఈ పాఠశాల నందు లీగల్ సర్వీసెస్ క్లినిక్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. కృష్ణయ్య పానల్ లాయర్, రాజేందర్ కుమార్ పారా లీగల్ వాలంటీర్, పవన్ కుమార్ టీచర్, రాకేష్ మరియు భరత్ విద్యార్థులను నియమించడం జరిగింది . చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీస్ ఫర్ చిల్డ్రన్ స్కీం 2024 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వ హత్యలే : ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకులాలు విద్యార్థుల చావుకేకలతోటి మార్మోగుతున్నాయని చదువులు పూర్తి చేసుకొని పట్టాలతోటి రావాల్సిన విద్యార్థులు పోస్టుమార్టం అవుతున్నారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే సుమారుగా గురుకులాల్లో 49 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని గురుకులంలోని విద్యార్థులకు భద్రత కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రాష్ట్రంలో వున్న కొన్ని గురుకులాల్లో విద్యార్థులు పాము కాటుకు బలయ్యారని మరికొంతమంది ఫుడ్ పాయిజన్ నేపంతో మరణించారని ఇంకొంతమంది అధికారుల వేధింపుల వల్ల ఆత్మహత్యలకు పాల్పడ్డారని లాంటి సంఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం గురుకులాల పైన ఎలాంటి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని గురుకులంలోనే విద్యార్థుల ఆత్మహత్య ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేయడం జరుగింది. రాష్ట్రంలో 25 రోజులుగా కె జి బి వి లలో విద్యార్థులకు క్లాసులు జరగకపోగ, పరీక్షలు దగ్గరికి వస్తున్న సందర్భంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు.ఇంత జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం దురదృష్టకరం. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, జిల్లా కేల్ కన్వీనర్ ఒమేష్, వినయ్, శివ, శ్రీకాంత్, బంటి, నితిన్, గణేష్, బాలకృష్ణ, అరవింద్, చరణ్, పవన్, విష్ణు, గణేష్, జ్ఞానేశ్వర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగనాధుని ఆలయ ప్రాంగణంలో పీయార్టీయుటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పీయార్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు వసంతపురం రాజు ఆధ్వర్యంలో 2025 సంవత్సరపు నూతన క్యాలెండర్ ని ముఖ్య అతిథుల చేతుల మీదుగా శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ , మండల విద్యాధికారి టి. హనుమంతు, ఎస్సై రామకృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి , సింగిల్ విండో ఛైర్మన్ జగన్నాథం నాయుడు, మాజీ ఎంపీటీసీ ఎల్లస్వామి హాజరయ్యారు. శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు వసంతపురం రాజు కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు వసంతపురం రాజు మాట్లాడుతూ ఎలాంటి జెండా, ఎజెండా లేకుండా కేవలం ఉపాధ్యాయుల సంక్షేమమే పరమావధిగా దూసుకెళ్తున్న సంఘం పీయార్టీయు టీఎస్ అని అన్నారు. గత పదేళ్లుగా పెండింగ్లో ఉన్న పదోన్నతులు, బదిలీలు సాధించడంలో సంఘ కృషి మరువలేనిదన్నారు. ఈ నెలతో 5 డీ.ఏ. లు పెండింగ్ లో ఉన్నాయనీ, సంవత్సరం పైగా పీఆర్సీ పెండింగ్ ఉందని అయినా ముఖ్యమంత్రి మాట మేరకు ఉపాధ్యాయ, ఉద్యోగలోకం ఎదురు చూస్తోందని, ఇంకా జాప్యం జరిగితే పీయార్టీయు టీఎస్ సంఘం పోరాటాలను సిద్ధం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, భారాస నాయకులు పృథ్వీరాజు , హెడ్ కానిస్టేబుల్ ముని స్వామి , పీయార్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయంత్ రెడ్డి , మండల అసోసియేట్ అధ్యక్షులు కృష్ణమూర్తి , మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ వరప్రసాద్ , పెబ్బేరు మండల అధ్యక్షులు శ్రీ చిన్న రాములు, ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్,మండల కార్యవర్గ సభ్యులు సుధాకర్, దామోదర్ బాబు, మాజీ ఉప సర్పంచ్ శివ , మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు శ్ర ఎం.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలశశివర్ధన్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అడ్డాకుల బీఆర్ఎస్ నాయకులు



**అడ్డాకుల,మేజర్ న్యూస్:** భూత్పూర్ మండల పరిధిలోని అన్న సాగర్ లో శనివారం నిర్వహించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు స్వర్గీయ అల శశివర్ధన్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో అడ్డాకుల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలశశి వర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు రాజశేఖర్ రెడ్డి, అడ్డాకుల సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు బి. తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజా గోరి, అడ్డాకుల మండల బారాస యువజన సంఘం అధ్యక్షులు ఏలుసరి బాలరాజు, యువ నాయకులు మహేష్ యాదవ్, టి. కృష్ణయ్య యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, డేవిడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పీ ఆర్ టీ యు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలో శనివారము పీ ఆర్ టీ యు తెలంగాణ క్యాలెండర్ ను ఎంఈఓ కురుమూర్తి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండు రాఘవ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డికి జికెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు. దేవరకద్ర. కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ నూతన సంవత్సర సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన వారు తెలిపారు.

## అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు
### - డీ ఎస్పీ వెంకటేశ్వర్లు

**పాలమూరు మేజర్ న్యూస్:** అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. అమ్మాయిలను వేధించిన నలుగురు అకతాయి యువకులకు కుటుంబ సభ్యుల సమక్షంలో భరోసా కేంద్రంలోని షి టీం కార్యాలయంలో శనివారం డీఎస్పీ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవిరుద్ధ కార్యకలాపాలు మానుకోవాలని, శ్రద్ధగా చదువుకొని ప్రయోజకులుగా రాణించాలని సూచించారు. మహిళలను వేధించిన వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళల పట్ల గౌరవంగా మెలగాలని, వారి భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ బలమైన సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని యువతకు సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఉమెన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎన్జీవో సామాజిక సేవా సంస్థ ప్రతినిధి గన్నోజి చంద్రశేఖర్, సీనియర్ సిటిజన్ ఫోరం ప్రతినిధులు జగపతి రావు, రాజసింహుడు "షి" టీం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ హరలింగంకు సన్మానం



**నవాబుపేట మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని చైర్మన్ కార్యాలయం నందు,నిన్న శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ పోమాల్ హరలింగంను,కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠను,సంయుక్తంగా పోమాల్ గ్రామానికి చెందిన యువకులు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో పోమాల్ మాజీ సర్పంచ్ కే కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొందుటి నరేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శిర్ప సత్యం,పోమాల్ యువకులు రమేష్, వెంకటేష్, కుమార్, మహేష్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**చారకొండ మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ను హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం పిఎసిఎస్ డైరెక్టర్ బొమ్మరమోని రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కె సలీం మండల టిఆర్ఎస్ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇల్లు లేని నిరుపేదలకు 5లక్షలతో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.నిన్న శనివారం ఎంపీడీవో జయరాం నాయక్ మండల పరిధిలోని రుద్రారం,యన్మన్ గండ్ల గ్రామాలలో సర్వేను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిల్యా,ఏపీవో జ్యోతి,పంచాయతీ కార్యదర్శి సుష్మ భారతి,గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ని కలిసిన అనిల్ గౌడ్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శనివారం యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు, అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు అనిల్ గౌడ్ తెలిపారు. ఆయన వెంట వంశి గౌడ్, యాదయ్య, దశరథం, లింగం తదితరులు ఉన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో గాంధీనగర్ 19 వ వార్డులో మరణించిన శాంతమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో గాంధీనగర్ 19 వ వార్డు స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆంజనేయులు తదితరులు కలిసి మరణించిన శాంతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రోడ్డు రవాణాసంస్థ ఆదేశానుసారముఈ నెల 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా శనివారం నారాయణపేట డిపోలో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీటీ ఓ మేఘా గాంధీ నారాయణపేట పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ నియమ నిబంధనలు పాటిస్తూ సంవత్సరంలో 365 రోజులు కూడా ఇలాంటి ప్రమాదం జర గకుండా విధులు నిర్వహించా లని డ్రైవర్లను కోరారు. డిపో మేనేజర్ టీ లావణ్యమాట్లాడుతూ డ్రైవర్లు తమతమ డ్యూటీ లకు సమయం ప్రకారం డ్యూటీకి రావాలని డ్యూటీ లో ఉన్నప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడరాదని, ఇతరులతో మాట్లాడకుండా పూర్తి ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాల ని, చలికాలంలో ఉదయం పూట మంచు కురుస్తు న్నందున ఎదుటి వాహనాల ను బాటసారులను గమనిస్తూ డ్రైవింగ్ చేయా లని సూచించారు.ఓవర్ టేక్ చేసేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అలివేలమ్మ మెకానికల్ ఇన్చార్జి చంద్ర నాయక్ ,ట్రాఫిక్ సూపర్వైజర్లు డ్రైవర్లు కండక్టర్లు మెకానికల్ సిబ్బంది పాల్గొని విజయ వంతం చేశారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు




**మద్దూరు మేజర్ న్యూస్ :** మండలంలోని మోమినాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... పాఠశాల, కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కడారి వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు, అదేవిధంగా అదే గ్రామానికి చెందిన హుస్సేన్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి ఇరు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, అనంతరం తన అనుచరుల ద్వారా పదివేల రూపాయల నగదును మృతుల కుటుంబాలకు అందజేశారు, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయల నగదును హుస్సేన్ కుటుంబానికి అందజేశారు, 25 కేజీల బియ్యాన్ని మేస్త్రి తిరుపతయ్య అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్, గ్రామ కార్యనిర్వహక అధ్యక్షుడు ఆధిరాల యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దున్న భాస్కర్, భారతీ సుధాకర్ రెడ్డి, విజయ డెయిరీ వైస్ చైర్మన్ రామచంద్రయ్య గౌడ్, మేకల పాండు, డీలర్లు దస్తగిరి, ఆవ గణేష్, మార్గాల రవి, పోలే రవి, ఆవ తిరుపతయ్య,మాజీ వార్డు సభ్యులు బాల కిష్టి గౌడ్, రాంరెడ్డి, తాండ్ర శ్రీను, ఆంజనేయులు, శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ నాయకులు కుర్మయ్య, బీరయ్య, రవి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**మద్దూరు మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండలం, దుప్పటిగాట్టు గ్రామంలో పొలం దగ్గర ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తగిలి, వడ్ల కురుమప్ప 30,అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి, భార్య నిలమ్మ , ఓ బాబు ,పాప ఉన్నారు. అదే గ్రామానికి చెందిన సాయిరెడ్డి అనే రైతు పొలానికి రక్షణ కవచం కోసం పొలం చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడంతో రైతు కురుమప్ప కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

## నల్లమల గిరిజన బంజార మహిళకు డాక్టరేట్ ప్రధానం



**లింగాల, మేజర్ న్యూస్:** మండలం మగ్దూంపూర్ గ్రామానికి చెందిన ఖేతావత్ జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా బంజారా మౌఖిక సాహిత్యం పరిశీలన అనే అంశం మీద పరిశోధనకు గాను డాక్టరేట్ అందుకోవడం పట్ల శనివారం స్వగ్రామంలో కుటుంబ సభ్యులు, గిరిజన సంఘాలకు చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సారస్వత పరిషత్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిల్మా నాయక్ పర్య వేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ విభాగం నుండి డాక్టర్ పట్టా లభించింది. 2023-2024 ఒకే విద్యాసంవత్సరంలో డాక్టర్ కేతవత్ జ్యోతి భర్త డాక్టర్ సైదులు ఖేతావత్, మరిది డాక్టర్ ఉమాశంకర్, ఉస్మానియా విద్యాలయం నుండి పొందారు. ఇప్పుడు జ్యోతి కూడా డాక్టర్ పొందడంతో ఒకే ఇంట్లో నుండి ముగ్గురు పిహెచ్డి పట్టా పొంది అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఖాసిం, ఉస్మానియా ఓరియంటల్ విభాగం డీన్, బిఓ ఎస్ చైర్మన్ అభినందించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో పలు కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు స్థానిక డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వ హయాంలో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్ గౌరీ శంకర్, ఆకుల వెంకటేష్, బాబా, శివ సుంకరి బాలరాజ్ సోమ్లా నాయక్ రమేష్ యాదవ్ , రాఘవులు, కో ఆప్షన్ షమీం, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ గారు సీనియర్ నాయకులు మేరే శ్రీనివాసుల, తన సీనియర్ నాయకులు మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేయాలి

### - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సిసి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేయాలని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీలోని 13వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని గుత్తేదారునికి సూచించారు, ఆయన వెంట కౌన్సిలర్లు ఎజాస్, గోరేటి శ్రీనివాసులు, నాయకులు జమ్మల శ్రీకాంత్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్‌ను కలిసిన అన్నాసాగర్ గ్రామస్తులు



**దామరగిద్ధ మేజర్‌న్యూస్:** పీఎం విశ్వకర్మ యోజన పథకం అమలు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యల పై శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ మధుకర్ బాబు ను అన్నాసాగర్ గ్రామస్తులు కలిసి వినతి పత్రం సమర్పించారు. వివిధ చేతి వృత్తుల కింద పీఎం విశ్వకర్మ యోజన పథకం లో సంవత్సరం క్రితం దరఖాస్తు చేసుకున్నక కొంతమందికి మాత్రమే ట్రైనింగ్ సర్టిఫికెట్లు రావడం జరిగింది. ఇంక చాలా మంది దరఖాస్తు దారులకు రాలేదని ట్రైనింగ్ సర్టిఫికెట్లు పొంది దాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు మాకు ఏ అధికారి నుండి ఎలాంటి సమాచారం రావడం లేదు. ట్రైనింగ్ సెంటర్ల విషయాలు కూడా తెలియడం లేదు కావున నారాయణపేట జిల్లాలో ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయగలరని అలాగే జిల్లాకు సీఎం విశ్వకర్మ యోజన కు ఒక స్పెషల్ ఆఫీసర్ ని ఏర్పాటు చేయగలరని కోరగా అందుకు ఈ పరిశ్రమల శాఖ రాష్ట డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, నాగేందర్ గౌడ్, వెంకటప్ప, శ్రీనివాస్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతలు పాటించాలి : కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల ఒకటి నుండి 31 వరకు జరిగే రోడ్డు భద్రత వారోత్సవాలకు సంబంధిం చిన పోస్టర్ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ఆవిష్కరించారు. ఆర్.టి. ఓ.మేఘా గాంధీ, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ అండ్ బిడిఈ రాములు, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, డీఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డి.పి.ఆర్.ఓ. రషీద్ డి.ఈ.ఓ. అధికారులు పాల్గొన్నారు.

## కాలనీల్లో మౌళిక వసతులను కల్పిస్తాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

### - 50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

### - 80 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రతి కాలనీలల్లో మౌళిక వసతుల కల్పన చేస్తామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని 12 వ వార్డు లో 50 లక్షల తో నిర్మించిన సిసి రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ప్రారంభించారు. అలాగే ఇదే వార్డు లో 80 లక్షలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో సోఫియా ప్లాజా, కమ్యూనిటీ హాల్ సిసి రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు ఉన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో పట్టణంలో అభివృద్ధి ఎక్కడికి అక్కడ ఆగిపోయిందన్నారు, మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య వైద్యం ,ఉపాధి పైన అధిక ప్రాధాన్యత ఇస్తూ, అభివృద్ధి ఫలాలు అందరికీ అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , 12 వ వార్డు కౌన్సిలర్ ఉమర్, నాయకులు శ్యామ్యుల్ దాసరి, అజ్మత్ అలి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే సామాజిక బాధ్యతను పెంపొందించాలి

### - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో పాటు పాఠశాల స్థాయి నుండే ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతను కూడా కలిగి ఉండేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడి పై ఉందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్-తెలంగాణ స్టేట్ (పిఆర్టియు టిఎస్). 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల, కుటుంబ సభ్యుల పట్ల, తోటి వారి పట్ల బాధ్యతతో మెలిగేలా ఉండేలా, ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాఠ్యాంశాల బోధనతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం కూడా ప్రస్తుత తరుణంలో ఎంతో ఆవశ్యకత ఉందని కలెక్టర్ ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. తద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయికి సులువుగా చేరుకుంటారని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు ఏ అంశం పట్ల ఆసక్తి ఉందో అదే అంశాన్ని క్షుణ్ణంగా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఉన్నతికి ప్రతి ఉపాధ్యాయుడు పాటుపడాలని, రానున్న పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్-తెలంగాణ స్టేట్ (పిఆర్టియు టిఎస్) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు బల్మూరు రామచంద్రరావు, తుమ్మల సురేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సభావత్ బిచ్చ నాయక్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షక ప్రధానకార్యదర్శిలు పిఆర్టియు టి ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళు కోల్పోయే బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తాం



**కోస్గి మేజర్ న్యూస్:** రహదారి విస్తరణలో భాగంగా ఇళ్ళు కోల్పోయే బాధితులకు నష్టపరిహారం అందిస్తామని నారాయణపేట ఆర్డీఓ రామచంద్రరావు తెలిపారు. శనివారం కోస్గి మున్సిపల్ కార్యాలయంలో ఇండ్లు కోల్పోయే బాధితులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన అప్పటి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడంతో విస్తరణ పనులు ఆగిపోయాయని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం రోడ్డు విస్తరణలో ఇళు ్ళ కోల్పోతున్న కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఇళ్ల యజమానులు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు నష్టపరిహారం చెల్లిస్తామని,ప్రభుత్వం గజం స్థలానికి 4200 రూపాయలుగా ధర నిర్ణయించారని ఆయన తెలిపారు.బాధితులు ఇష్ట పూర్వకంగా స్థలాలు ఇస్తే పనులు మొదలుపెడతామని అన్నారు.పట్టణంలోని సయ్యద్ పహాడ్ నుండి రామాలయం చౌరస్తా వరకు మొత్తం 167 ఇళ్లను అధికారులు గుర్తించారని తెలిపారు.ఈసందర్భంగా తహశీల్దార్ బక్క శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, చైర్ పర్సన్ అన్నపూర్ణ,కౌన్సిలర్లు ఇద్రిస్,నాగులపల్లి శ్రీనివాస్,బెజ్జు రాములు,హరికుమార్,మేకల రాజేష్,నాగులపల్లి శ్రీనివాస్,బందెప్ప, నాగులపల్లి నరేందర్,భోగారం ప్రభాకర్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం

### - ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



**చారకొండ: మేజర్ న్యూస్ :** కార్పొరేట్ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వైద్యం అందిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జాను ఆనారోగ్యంతో బాదపడుతూ హైదరాబాదలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. సీఎంఆర్ఎఫ్ సహాయ నిధికోసం జాను దరఖాస్తు చేసుకొన్నాడు. మంజురైన రూ.45 వేల చెక్కును శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి బాధితునికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సురేష్, మహేందర్ , లక్ష్మణ్ , పురందాస్, పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757